Regd. No. H 18

విడిప్రతి 30 పైసలు

శుక్రవారం 28-12-73

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 45 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 50

"ఆల్‌విటాల్"

నరములు పటుత్వము, రక్తపుష్టి వీర్యశక్తి కలిగించి నూతనతేజస్సు నొసంగును.

220 మి. లీ. ధర 5-90 లు

450 మి. లీ. ధర 10-90 లు

అన్ని మందులషాపులలోను దొరకును కోరినవారికి కేటలాగు ఉచితం.

వి. యస్. ఫార్మా

రాయాజీవీధి - నెల్లూరు

"శోధన్"

ఫుడ్ ప్రైమర్

క్రొత్తకొయ్యకు కవచంలాంటిది మొదటిపూత పూయుటకు ప్రత్యేకముగా తయారుచేయబడిన రంగు. ఎండ వానల నుండి కొయ్యను కాపాడును.

తయారుచేయువారు

శోధన్ పెయింట్సు

శోధన్ నగర్ :: నెల్లూరు-3.

ఫోన్ : 506

# విస్తరణ వాయిదా పడింది!

## ముందు పిసిసి, కాసు-పి. వి. ల భవిష్యత్తు తేలాలట

(ఢిల్లీ వర్తమానం)

మంత్రివర్గ విస్తరణ ప్రస్తుతానికి వాయిదా పడింది.

పిసిసి ఏర్పాటు, మూడు అభివృద్ధి సంఘాల నిర్మాణం, బ్రహ్మానందరెడ్డి, పి. వి. నరసింహారావుగారల భవిష్యత్తు తేలిన తర్వాతనే మంత్రివర్గ విస్తరణ వుంటుందని అంటున్నారు. విస్తరణకు అప్పటివాతావరణం అనుకూలంగా వుంటుందని నాయకుల అభిప్రాయం.

పిసిసి అధ్యక్షుడుగా శ్రీ మూర్తిరాజును పెట్టాలనేది ముఖ్యమంత్రి అభిమతం కాని వేర్పాటువాదికి ఆ పదవిని అప్పగించడం ఉచితమాఅనే మీమాంస వున్నట్లుంది. మంత్రివర్గమే వేర్పాటువాదులతో నిండిపోయిందని, పిసిసినికూడా వారితోనే నింపడం సమంజసంకాదని కొందరు అభిప్రాయపడుతున్నారు. హరిజనుడో, లేక వెనుకబడిన తెగల వారికో ఈ పదవి ఇవ్వడం బాగుంటుందనే ఆలోచనకూడా వుంది. ఎందుకొరకో కాని, శ్రీ వి. ఎస్. మూర్తి ఢిల్లీ చేరివున్నారు. వెంగళరావు దృష్టిమాత్రం మూర్తిరాజుగారిమీదనేవుంది. ఆఖరుకు అదే ఖాయమవుతుందేమో!

బ్రహ్మానందరెడ్డికి కేంద్ర మంత్రివర్గంలో స్థానం నిశ్చయమని గట్టి వదంతులున్నాయి. పి. వి. కి ఏ పదవి చూపాలనేదే నిర్ణయమైనట్లులేదు. గవర్నరు పదవులవంటివాటికి ఆయన విముఖత ప్రకటించాడు. రాజకీయ వెలుగులోనే వుండాలనేది ఆయన అభిలాష. కాంగ్రెస్ అధ్యక్షత వుంది; దాని విషయం ఇప్పుడు కాదంటున్నారు. వెంగళరావు-పి. వి. నిన్న కలుసుకొని మాట్లాడుకున్నారు. వెంగళరావు మంత్రివర్గంలో పి. వి. చేరే ప్రశ్నలేదు. సంప్రతింపులు దేనివిషయమోమరి!

మూడు ప్రాంతాలకు మూడు అభివృద్ధి సంఘాల నిర్మాణం జరగవలసివుంది. ఆరుసూత్రాల పథకంలోని ఒక అంశం ఇది. శ్రీ రేబాల దశరథరామరెడ్డికి ఈ కమిటీ పదవి రావచ్చునని వూహ.

—కొరవ 6 వ పేజీలో

# రెండు అంచెలలో విస్తరణ

"వెంగళ్రావు మంత్రివర్గం నిలుస్తుందా?" కృష్ణా, గుంటూరుజిల్లాల్లో రాజకీయాలలో ఇంతో అంతో ఆసక్తి ఉన్నవారందరినీ వేధిస్తున్న ప్రశ్న ఇదే. ఈప్రశ్న వెనకాల కోస్తాజిల్లాలవారిలో యీ మంత్రివర్గం నాలుగురోజుల నిలవాలనే ఆకాంక్ష, నిలవకుండా పోతుందా అనే భయం హెచ్చుగా గోచరిస్తున్నాయి - పోవాలనే కోరికకంటె.

మంత్రివర్గ నిర్మాణమయి మూడు వారాలే అయినా ముఖ్యమంత్రిగా వెంగళ్రావు ముందుకు త్రోసుకొని పోతున్నాడు. స్థిరసంకల్పుడు, క్రియాశీలుడు అనే ప్రతిష్ఠను పెంపుకొనేట్లు చేస్తున్నాడు వ్యవహారాలు. గత రెండు సంవత్సరాలలోనూ నిర్ణయాలు తీసుకోడానికి విపరీతమయిన జాప్యం అవుతున్న కారణంగా యీనాడు వెంగళ్రావు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు మెరుపుదాడులలాగ భాసిల్లుతున్నాయి; శరీజ హయాంనుకూడా మరపిస్తున్నాయి.

గత రెండు ఆందోళనలకు ఊపిరి పోసిన ప్రభుత్వోద్యోగుల అదనపు భత్యాల సమస్యను అతి ధైర్యంగా ఒక్కసారి పరిష్కరించారు. కేంద్రప్రభుత్వోద్యోగులతో సరిసమానమైన కరువుభత్యం ఇవ్వడానికే నిర్ణయించారు. అన్ని ప్రభుత్వోద్యోగుల సంఘాలు ప్రాంతీయభేదం లేకుండా యీ నిర్ణయాన్ని హర్షించడంతో ప్రభుత్వంపట్ల శాశ్వతమైన వ్యతిరేకభావంకల ఒకవర్గం తృప్తిపడిపోయింది.

ఒక్క విజయవాడలోమాత్రం వేర్పాటువాదులు రిలే నిరాహారదీక్షను సంకేతమాత్రంగా నడుపుతున్నారు. అనామకులు శిబిరంలో కనిపడుతుంటారు. కాకాని వర్ధంతి సందర్భంగా జరిగిన ప్రదర్శనలో నాలుగు డజన్ల స్కూలు కుర్రాళ్ళు జైఆంధ్ర భజన చేశారు. ఒక్క ఫర్లాంగు దూరంలో గల రైల్వేస్టేషన్ హాలులో రెండురోజుల పూర్వమే ముఖ్యమంత్రిగా వెంగళ్రావు రాష్ట్రసమైక్యతనుగూర్చి మాట్లాడారు. జనసంఘ ప్రాబల్యంగల ప్రదేశాల్లోమాత్రమే కాస్త యీ మాదిరి ప్రదర్శనలు సాగుతున్నాయి. పోలీసులు కట్టుదిట్టాలు బాగా చేస్తున్నారు. ఎంతయినా పోలీసుమంత్రిగా వెంగళ్రావు వారికి 'మనవాడు' అయినాడు కదా!

జిల్లాలకు పోయిన మంత్రులుకూడా ఆరుసూత్రాల పథకం ప్రజామోదం పొందిందనే చెప్తున్నారు. మొట్టమొదట రాజీనామా చేసిన ఉత్తమ సుబ్బారావు రాజమండ్రినుండే తను పర్యటించిన ప్రాంతాల్లో యీ పథకంపట్ల ప్రజలలో వ్యతిరేకతలేదని కనిపెట్టారు. ఉపముఖ్యమంత్రి బి.వి.కికూడా ఇదే విధంగా కనపడుతోంది. రాష్ట్రసమైక్యతనే ఎల్లప్పుడూ బలపరుస్తున్న ముఖ్యమంత్రి వెంగళ్రావుకూడా విజయవాడ, గుంటూరు సందర్శనల్లో ఒకే దృశ్యం కనపడడంలో వింతలేదు.

అందుకే ఆయన మంత్రివర్గ విస్తరణ

**మా హైదరాబాదు విలేఖరి**

గూర్చి, ప్రదేశ్‌కాంగ్రెసు సంస్థ పునర్నిర్మాణంపట్ల ఆలోచనలు ప్రారంభించారు. ఢిల్లీనుండి ముఖ్యమంత్రి రాగానే జనవరి మొదటివారంలో రెండూ ఒక స్వరూపానికివస్తాయి; ప్రకటించడం జరుగుతుంది.

అయితే ఇదివరకు అనుకున్నట్లు కాకుండా మంత్రివర్గ విస్తరణ యీసారితో తుదిరూపంకాదు. ఈసారి సుమారు పది, పన్నెండు మంది కొత్త మంత్రులనియామకం జరగవచ్చు. మంత్రివర్గం పూర్తి నిర్మాణం మూడవఅంచెలో ఎసెంబ్లీ సమావేశాన్ని అయ్యాక మార్చి-ఏప్రిల్ నాటివరకు వాయిదా పడవచ్చునని రాజకీయవరాల అభిప్రాయం.

కొత్త మంత్రులు ఎవరెవరు అనే విషయంలో ఊహాగానాలుకూడా ఆస్కారం లేకుండా ఉంది. ఈసారి సమైక్యవాదుల సంఖ్య హెచ్చు ఉంటుంది అనేది మాత్రం స్పష్టంగా ఉంటుంది. ముఖ్యమంత్రి దృష్టిలో యీ విభజన లేకున్నా నిన్న మొన్నటివరకు వుండిన విభజన యీనాడు లేదంటేమాత్రం జనం నమ్మరు.

—కొరవ 6 వ పేజీలో

తప్పక విచ్చేయండి

చూడండి – ఆనందించండి

జనవరి ఒకటి ప్రారంభం

బికె - గ్వాలియర్

కేలికో

కౌంటర్ షో రూమ్

క్రిస్టమస్ – న్యూఇయర్ పండుగల సందర్భమున మా హృదయపూర్వక అభినందనలు తెలుపుచున్నాము.

కామధేను సిల్క్ హౌస్

చిన్నబజార్ - నెల్లూరు.

టెలిఫోన్: షోరూమ్ 346, Res 946

మేనేజింగ్ పార్టనర్:

రాయవరపు పాండురంగగుప్త.

నూతన సంవత్సర శుభాకాంక్షలతో

రవి ట్యుటోరియల్స్

ముత్తిరాజు గోపాలరావువీధి

ట్రంకురోడ్డు – నెల్లూరు.

అనుభవజ్ఞులైన ఉపాధ్యాయవర్గముచే ఈ క్రింది తరగతులకు ఉత్తమ శిక్షణ నొసంగబడును.

బి. కాం., బి. ఏ., బి. యస్‌సి., ఇంటర్., పి. యు. సి, మెట్రిక్, 10th క్లాసు.

ఇతర వివరములకు ప్రిన్సిపాల్‌తో సంప్రదించండి. ఉద్యోగులకు ప్రత్యేకముగా రాత్రిక్లాసులు గలవు.

ప్రిన్సిపాల్.

ఇది టైప్‌రైటింగ్, షార్ట్‌హ్యాండ్ మరియు అకౌంటెన్సీలయందు ఉత్తమ శిక్షణనిచ్చు గవర్నమెంటువారిచే గుర్తింపబడిన

రవి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కామర్స్ వారి

అనుబంధ సంస్థ.

## భూమికి 48 కోట్ల మైళ్ళ దూరంలో ఉండి

# ఆకాశంలో ఆరవభాగాన్ని ఆక్రమించుకుంటున్న 'కోహుట్యాటెక్' తోకచుక్క–

జనవరి మొదటివారంలో సూర్యాస్తమయం తర్వాత, ఆకాశంలో తూర్పుతట్టు మనకంటికి స్పష్టంగాకనబడే తోకచుక్కను 'ఈ శతాబ్దపు ధూమకేతువు' (Comet of the Century) అని ఖగోళశాస్త్రజ్ఞులు కీర్తిస్తున్నారు. చరిత్ర కనీవినీ ఎరుగనంతటి బ్రహ్మాండమైన తోకచుక్కట అది! ఆకాశాన దాదాపు ఆరవ భాగాన్ని ఆక్రమించుకొని కొన్ని కోట్లమైళ్ళ పొడవునా వ్యాపిస్తుందట. హాంబర్గు అబ్జర్వేటరీలో లూబోష్ కోహుట్యాక్ అనే చెక్ ఖగోళశాస్త్రవేత్త మార్చినెలలో దీన్నికనిపెట్టాడు. 'బైలా' అనే తోకచుక్క అవశేషాలకోసం 32 అంగుళాల బ్రహ్మాండమైన టెలిస్కోపు ద్వారా అంతరిక్షంలో అన్వేషణ సాగిస్తుండగా ఈ కొత్తతోకచుక్క అతనికనుపడగిలింది. దానికతని పేరే పెట్టారు-కోహుట్యాక్ ఎఫ్1973అని. 'ఎఫ్'-అంటేఈ సంవత్సరంలో కనిపించిన ఆరవ తోకచుక్క గనుక ఆ గుర్తుకోసం పెట్టారు.

తోకచుక్క పుట్టిందంటే ఎవడో

### ఈ శతాబ్దపు వింత

మహానుభావుడు కా అన్నాడనే లెక్క! లేదా ఏ ప్రపంచయుద్ధమో, మరేదైనా ఉపద్రవమో సంభవించి మానవజాతి మారణానికి కారణభూతమవుతుందని ఒక మూఢనమ్మకం. కోహుట్యాక్‌ను కొందరు అరిష్టదాయకమన్నారు; మరికొందరు ఆనందప్రదాయిని అన్నారు. ప్రపంచవ్యాప్త ప్రచారం ఉందని చెప్పుకునే 'చిల్డ్రన్ ఆఫ్ గాడ్' అనే మతసంస్థ దీన్ని మహారిష్టం అన్నది; 40 రోజుల్లో ఈసృష్టి తుదిముట్టుతుందని జోస్యం చెప్పింది. ఆస్ట్రాల్ అనే ఇటలీ శాస్త్రజ్ఞుడు ఈ తోకచుక్క ప్రభావంతో సామూహికంగా హత్యాకాండ జరుగుతుందన్నాడు. మరొక మతాధికారిడిసెంబరు 24తేదికి కోహుట్యాక్ నుండి కొన్నిగాలులు వీస్తాయని, అవి నేలలోని దుమ్మును రగిల్చి మానవజాతిని మారణహోమానికి గురిచేస్తాయని అన్నాడు

ఇలాంటి మూఢనమ్మకాలు ఎంతో ప్రచారంలో ఉన్నా, మొత్తంమీద ప్రపంచ శాస్త్రజ్ఞులు కోహుట్యాక్‌ను శుభసూచకంగానే పరిగణిస్తున్నారు. మన వద్ద

—కొరవ 9 వ పేజీలో

# ఉన్నాలూరు–

మూడు నెల్లూరు సంగతులు

## బదలీ అయిన ఎస్. పి. శ్రీకాంత రెడ్డి
## అధ్వాన్నంగావున్న ఆర్. టి. సి. బస్సులు
## నెల్లూరుకు స్పెషల్ ఆఫీసరు దొరకలేదా?

ఎస్. పి. శ్రీ పి. శ్రీకాంత రెడ్డిగారు బదలీ అయ్యారు. కొత్తసంవత్సరం కొత్త ఎస్. పి. తో ప్రారంభం కాబోతుంది; అనంతపురంజిల్లావాడైన శ్రీ ఎ. పుల్లన్న కొత్త ఎస్. పి. గా నియమింపబడినారు.

శ్రీకాంత రెడ్డిగారు 29 మాసాల క్రితం ప్రత్యేక పరిస్థితుల్లో నెల్లూరుకు వచ్చారు. మైపాడు హత్యల సందర్భంలో చెలరేగిన అలజడి ఆధారంగా అప్పుడు ఎస్. పి. గా వుండిన శ్రీ రామకృష్ణచెట్టి మార్పబడి, శ్రీ శ్రీకాంత రెడ్డి నియమింపబడినారు. శ్రీకాంత రెడ్డి సమర్థుడు, నిజాయితీపరుడైన పోలీస్ అధికారని, అందువల్ల వారిని నెల్లూరుకు నియమిస్తున్నానని అప్పటి హోంమంత్రిగా శ్రీ వెంగళరావు చెప్పారు. ఆ వెంగళరావు గారే ఇప్పుడు శ్రీకాంత రెడ్డిగారిని హైదరాబాదుకు తీసుకున్నారు.

ఇటీవల ఒక్కో ఎస్. పి. హయాంలో ఒక్కోవిధమైన శాంతిభద్రతల సమస్య తీవ్రంగా పరిణమిస్తున్నది. విజయరామారావునగ్జలైట్ ఉద్యమాన్ని విజయవంతంగా ఎదుర్కోగలిగారు; అహోరాత్రులు అవిశ్రాంతంగా పనిచేశారు. ప్రజల్లో భయాన్ని పారద్రోలి, విశ్వాసాన్ని పాదుకొల్పగలిగారు. ఈ విషయంలో నేరాలు; హత్యలు, మానభంగాలవంటి నేరాల దర్యాప్తులో వారు చూపిన చురుకుదనం, సమర్థత, నిజాయితీ అనుపమానాలని చెప్పకతప్పదు. ఒక కేసు సందర్భంలో వారిమీద అన్ని విధాలుగా వచ్చిన ఒత్తిడిని, మనోబలం కలిగిన ఆ వ్యక్తిమనిషి కాబట్టి తట్టుకొని నిలువగలిగాడుగాని, మరొకరైతే నలుగురు నడచినదారిన నడచి వుండేవారు. శ్రీకాంత రెడ్డిగారు భీకరమైన ఆందోళనోద్యమాన్ని అతి చాకచక్యంగా ఎదుర్కోగలిగారు. జనవరి 2 తేది జరిగిన కాల్పులను మినహాయిస్తే, మరొ దుస్సంఘటన ఆయన కాలంలో జరగలేదు. బహుశా ఆనాటి పరిస్థితుల్లో ఆయనకు స్వతంత్రంగా వ్యవహరించే అవకాశముంటే, కాల్పులను నివారించివుండే వారేమోననిపిస్తుంది. తెలంగాణీయుడుగా వుండి, అటువంటి అభిప్రాయాన్ని ప్రజల్లో కలుగనీయలేదంటే, అది శ్రీకాంత రెడ్డికే సాధ్యమనిపిస్తుంది.

శ్రీకాంత రెడ్డిలో పోలీస్ వారిలోని గడుసుతనం, మొరటుతనం కనుపించవు; సభ్యత, సంస్కృతి కలిగిన మనిషి. నోటినిండా కమ్మగా మాట్లాడేవారు; ఉద్యోగధర్మానికి భంగకరంకాని విధంగా స్నేహసౌహార్దంగా అందరితోనూ మెలిగేవారు; ఎవరు పిలిచినా, ఏ కార్యానికైనా హాజరయ్యేవారు: సాంఘిక, సాంస్కృతిక కార్య

—కొరవ 8 వ పేజీలో

# ఏమిటీ పొత్తులు?

దేశం పరిస్థితి, లోకం పరిస్థితి చిత్రంగా వున్నవి.

దేశంలో సంగతులు మొదట పరిశీలింతాం. ఉత్తర దక్షిణ ధృవాలు ఏకమైనవి. కాంగ్రెస్-కమ్యూనిస్టు పార్టీలు పొత్తులకు దిగినవి. ఇదివరకే రెండు కాంగ్రెసులు పొత్తు కుదుర్చుకున్నవి.

రెండు కాంగ్రెసులపొత్తు పుదుచ్చేరిలో, తమిళనాడులో! ఉత్తరప్రదేశ్‌లో రెండు కాంగ్రెసులు పోటీ పడుతూనే వుంటవా? అక్కడ ఇందిరా కాంగ్రెస్ - కమ్యూనిస్టు పార్టీలు పొత్తు కుదుర్చుకున్నవి. అక్కడ, మరి, రెండవకాంగ్రెస్ వీరికి విరుద్ధంగానే పోటీచేస్తుందా? ఎన్నికలైన తర్వాతవచ్చి ఇందిరాకాంగ్రెస్‌లో కలిసిపోతుందా, పొత్తు ద్వారా?

ఎన్నికల సమయంలో బలం వుంటుందో

### చుండి జగన్నాథం

దానికి ఎక్కడ ఎవరితో కలిసినా బాధ లేకున్నది.

రెండు కాంగ్రెసుపార్టీలకు, కమ్యూనిస్టు పార్టీకి పట్టు-విడుపులు సమయ సందర్భోచితంగా వుంటూవుండడం ప్రశంసనీయం!

దీని పర్యవసానం? ఇందిరా కాంగ్రెస్ పార్టీకి మరికొంతకాలం ఆయుస్సును పొడిగిస్తుంది. కమ్యూనిస్టుపార్టీ వామపక్ష రాజకీయ రంగంనుంచి నిష్క్రమిస్తుంది. కాంగ్రెస్‌పార్టీని అనేకాంశాలలో ప్రజాశ్రేయస్సుకోసం విమర్శిస్తూ, ఖండిస్తూ, ఆక్షేపిస్తూ, ఆ పార్టీతో పొత్తును కమ్యూనిస్టుపార్టీ పెంచుకుంటూ పోతుంది.

ఈపొత్తు, రష్యా అందజేసే సాయం కలిసి సర్వసామాన్యంగా ప్రజలఅవసరమైన వస్తువుల ధరలను తగ్గుముఖం పట్టించగలదా? ఇదివరకు చేసిన డిఫిసిట్ ఫైనాన్సింగ్ ద్రవ్యోల్బణాన్ని సృష్టించింది వెర్రిం

—కొరవ 8 వ పేజీలో


National

ఈ గుర్తు ప్రపంచవిఖ్యాత నాణ్యతగల బ్యాటరీలన్న గ్యారంటీ

జపాన్ దేశపు నేషనల్‌వారు ప్రపంచంలోని శ్రేష్ఠమైన సాంకేతిక విజ్ఞానాన్ని సరిక్రొత్త నిప్పో బ్యాటరీలలో సమకూర్చారు

National నిప్పో బ్యాటరీలు

అద్భుతంగా సీల్ చేయబడిన సాటిలేని శక్తి




తయారుచేయువారు
ఇండో నేషనల్ లిమిటెడ్
ఫ్యాక్టరీ
ఇండస్ట్రియల్ ఎస్టేట్
నెల్లూరు-4. (ఆం. ప్ర.)
రిజిష్టర్డ్ ఆఫీస్
30 జనరల్ పేటర్స్ రోడ్
మద్రాసు-2.

## స్టాండర్డ్ మినరల్ ప్రొడక్ట్సు ప్రై. లి.,

బొంబాయి వారిచే తయారుచేయబడు

## స్టాన్‌టాక్స్ డస్ట్

**మీ పంటల తెగుళ్ళకు అద్భుతముగా పనిచేయును.**

దీనిలో మలాథియాన్ 2%, డి. డి. టి. 3% కలిసియున్నందున మంచి ప్రభావం హెచ్చుచేయబడి వరి, మిరప, ప్రత్తి, వంగ, టమోటో ఇతర పంటలపై వచ్చు పొగమంచిప్ప (తెల్లతెగులు) లద్దెపురుగులు కొమ్మను కాయ తొల్చు పురుగులు మరియు వేరుశనగపైవచ్చు ఆకుముడత పేను బంక గొంగళి పురుగులనుండి పంటనుకాపాడి పై తెగుళ్లను అద్భుతంగానివారించును

వాడవలసిన పరిణామము : ఒక యెకరమునకు 15 Kg:

ఇది ప్రతి ఎరువుల అంగడిలో దొరకును

మరియు వారిచే తయారుచేయబడు ఇతర నమ్మకమైన పురుగుమందులు

ఎసిట్రిన్, మలాస్టాన్ (పొడి, నీళ్ళమందు), కార్బరైల్, జింక్ సల్ఫేట్, డి. డి. టి., ఫ్యూరాప్, హెప్టాక్లోర్, బెన్‌జిన్ డి-10, ఆల్డ్రిన్ మొదలగు మందులు మీ పంట తెగుళ్ళను సంరక్షించుకొనుటకు పై మందులను వాడి నివారించుకొనండి.

ఇతర వివరములకు : బ్రాంచి ఆఫీసు

**స్టాండర్డ్ మినరల్ ప్రొడక్ట్సు ప్రై.లి.**
138/5, కంసాలివీధి - నెల్లూరు-2
ఫోన్ : 975.

మరియు వారి ఇతర ఆఫీసులు: బొంబాయి, బరోడా, అహమ్మదాబాద్, మద్రాసు





కోవూరు డి॥ము॥ కోర్టులో

ఇ. పి. 55/72 * ఒ. యస్. 103/70

కొద్ద ముప్పర్ల స్వాద్రిరెడ్డి —డి.హో.
తోనేటి వెంకయ్య —జె.డి.బి.

ఈ నంబరున డిక్రీ దారు రాబట్టుబడు గాను ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని తే 18-2-74 దిన పగలు 10 గంటల నుండి 5 గంటల లోపల పై కోర్టులో యాలం వేయబడును.

—షెడ్యూలు—

నెల్లూరు రిజిస్ట్రేషను డిస్ట్రిక్టు బుచ్చిరెడ్డిపాళెం సబ్ రిజిస్ట్రేషనులో చేరిన, వవ్వేరు గ్రామములో రెస్పాండెంటుకు హక్కు అనుభవముగల స్థిరాస్తి వివరం:

యస్. నెం 1 పట్టా నం. 607 సర్వే నం. 600 విస్తీర్ణం. ఎ. సి 1-33 సెంట 0. 538 హెక్టార్లు అనుభవ విస్తీర్ణం ఎ.సి 1-33 సెంట 0.538 హెక్టార్లు తరగతి మాగాణి.

పిటిషనరు కిమ్మత్తు రు. 3000/-
అమీనా కిమ్మత్తు రు. 10640/-

—కె. శివకోటారెడ్డి
పిటిషనరు అడ్వకేటు

మనుబోలు గ్రామపంచాయతి

## వేలం నోటీసు

మనుబోలు గ్రామపంచాయతి బందిలి దొడ్డిలో తే 23-11-73దిన తోలబడిన ఈ క్రింది గుర్తులుకల ఒక్క రెవడ్డను ఇప్పటి వరకూ దాని ఆసామి వచ్చి తోలుకొనిపోనందున సదరు ఒక్క రెవడ్డను తే 4-1-74 ది ఉదయము 11 గంటల లోపల తోలుకొనిపోనియెడల అదేరోజు 11-30 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును.

వివరములు : — బొంగ కొమ్ములు, రాగివన్నె, 3½ అడుగులు ఎత్తుగల ఒక్క రెవడ్డ.

—బి. రమణయ్య
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

### In the Court of the Subordinate Judge Nellore

A. S. No. 1 of 1973

Raja Ramakrishnaiah —Appellent.

6. K. Mohana Rao Municipal Building Inspector, Repalli Municipality Repalli —Respondent

Notice to 6th respondent

Take notice that appellant filed appeal against the Judgment and decree in O.S. 44/65 District Munsiff's court Gudur and that the appeal stands posted for notice to you on 7-1-1974 You are required to appear before the court at 10-30 A. M. on the said date and state your objections if any for the entertainment of the appeal.

R. V. GOVINDA RAO,
Advocate


మా అభిమానులకు - మా ఖాతాదారులకు

## నూతనసంవత్సర శుభాకాంక్షలు

* * *

మా షోరూమ్ లో

ఈసాబెల్లా - హిట్ హిట్
కాలీ టెరిన్ 100%
రీటా - ఓషన్ హేండ్
జపాన్ బ్యూటీ 776
షర్మిలీ - సన్ ఫ్లవర్
ఆయే సావన్ - చాందినీ

వింతతారకాలు
మీరువచ్చి చూడండి.

## శ్రీ నవీన్ వస్త్రాలయ

ఫోన్ : 838
ట్రంకురోడ్డు :: నెల్లూరు.


## శ్రీ మల్లిఖార్జునస్వామి శ్రీ కామాక్షితాయి దేవస్థానం

జొన్నవాడ :: నెల్లూరుజిల్లా.

## కళ్యాణ మహోత్సవము

**తే 1-1-74 ది సా. 5 గం. లకు**

ఉభయకర్త - వి. మల్లీశ్వరి, మినగల్లు.

## పూలంగి సేవ

ఉభయకర్త - కలవకూరు రాఘవరెడ్డిగారు, నెల్లూరు.

కాన భక్తులెల్లరు విచ్చేయ ప్రార్థన.

వి. జయరామిరెడ్డి.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

పాలకవర్గం :

శ్రీ డాక్టరు జె. ఈశ్వరయ్యగారు (ట్రస్టుబోర్డు ఛేర్మెను)
శ్రీ ఎన్. హరిశ్చంద్రారెడ్డిగారు, శ్రీ అల్లాడి వాసుదేవన్‌గారు,
శ్రీ పట్నం రామలింగారెడ్డిగారు శ్రీ భీమతాటి వెంకయ్యగారు
శ్రీ పి. సీతారామారావుగారు శ్రీ ఆర్. దశరథరామిరెడ్డిగారు

గమనిక పై దేవస్థానమునకు భక్తులవలన సమర్పింపబడిన వస్త్రములను తే 4-1-74 ది, తే 11-1-74 ది, తే 18-1-74 ది, తే 25-1-74 ది లలో సాయంత్రము 6 గంటలకు వేలము వేయబడును.

## పెంచల నరసింహస్వామివారి దేవస్థానము - పెంచలకోన

రాపూరుతాలూకా - నెల్లూరుజిల్లా.

## ఆహ్వానము

**తే 4-1-74 ది శుక్రవారం**

వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) మహోత్సవము

లక్షతులసి అర్చన

అర్యా, తే 4-1-74 ది శుక్రవారం

ఉదయం 5 గం. కు చందనాలంకార విశ్వరూప దర్శనము
ఉదయం గం 7-30 నుండి లక్షతులసి అర్చన
సాయంత్రం గం 5 కు భక్తులు తీర్థప్రసాదము స్వీకరించుట
రాత్రి గం 9 లకు తెనాలి వాస్తవ్యులు హరికథాహంస, రేడియోకళాకులు, బ్రహ్మశ్రీ చింతా ఈశ్వరశర్మ భాగవతార్‌చే హరికథా కాలక్షేపము.
రాత్రి గం 1 నుండి పండరిభజన జరుగును.

జిల్లాలోని అతిపవిత్రమైన ఈ క్షేత్రములో ప్రప్రథమముగా ఏర్పాటుచేసిన పై కార్యక్రమములలో పాల్గొని, భక్తులెల్లరు శ్రీ స్వామివారిని సేవించి, తీర్థప్రసాదములు స్వీకరించి, స్వామివారి కృపకు పాత్రులగుదురని ప్రార్థించుచున్నాము.

ఇట్లు, భక్తజన విధేయులు.

—పాలకవర్గము—

నాగారెడ్డి హరిశ్చంద్రారెడ్డి (ఛేర్మెన్) కొమ్మూరు వెంకటనరసయ్య
పుష్పా బలరామిరెడ్డి పారత్రి ముత్యాలురెడ్డి
సూతంపాటి శంకరయ్య, బండి కొండారెడ్డి, లక్కావుల అయ్యావులోట్లు

కార్య నిర్వహణాధికారి
సిరిపురం చంద్రహాస

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore A. P.